సంపూర్ణత సంవత్సరము 15.06.2014

## ఆత్మిక స్థితి - 3

**1. స్వమానము –** నేను ఆత్మను ఈ తనువులో అవతరించాను... అవతారమును...

- – ఎలా అయితే బాబా ఈ సృష్టిపై అవతరించారో, అలానే నేను కూడా ఈ ధరణి పై అవతరించాను. ఎలా అయితే బాబా వస్తారో, తమ దివ్య కర్తవ్యం చేస్తారో మరియు తిరిగి పైకి వెళ్ళిపోతారో, అలాగే నేను కూడా రావాలి మరియు వెళ్ళాలి.

**2. యోగాభ్యాసం –**

1. నేను ఆత్మను ఈ దేహములో అవతరించాను... నేను ఈ దేహంనుండి పూర్తిగా అతీతంగా ఉన్నాను... దేహము మరియు ఆత్మ పూర్తిగా వేర్వేరుగా ఉన్నాయి... ప్రకృతిని పావనంగా చెయ్యడానికి మరియు స్వరాజ్యాన్ని స్థాపన చెయ్యడానికి నేను ఈ దేహంలో ప్రవేశించాను.
2. నేను ఆత్మను ఈ దేహంలోకి వచ్చాను... ఈ దేహంలోకి వచ్చి మళ్ళీ తిరిగి వెళ్ళే అభ్యాసాన్ని పదే పదే చెయ్యండి... వస్తూ వెళ్తూ ఉన్నప్పుడు తమ స్వ స్వరూపాన్ని స్పష్టంగా చూడండి.. రోజంతటిలో కనీసం 25సార్లు ఈ అభ్యాసాన్ని తప్పక చెయ్యండి.
3. బ్రహ్మా బాబా రోజూ స్వ చెకింగ్ చేసుకోవడానికి రాత్రి పూట తమ కర్మేంద్రియాల దర్బారును ఏర్పాటు చేసేవారు, 'ఓ మనసా ముఖ్యమంత్రీ! నీ ఈ నడవడిక మంచిగా లేదు. ఆర్డర్ ప్రమాణంగా నడుచుకో! ఓ సంస్కారమా! ఆర్డర్‌లో నడువు. ఎందుకు అలజడిలోకి వచ్చావు, కారణం చెప్పు, నివారణ పొందు' అని మాట్లాడేవారు. ఇలా మీరు కూడా రోజూ తమ స్వరాజ్య దర్బారును ఏర్పాటు చేసుకోండి.

**3. ధారణ - రూలింగ్ మరియు కంట్రోలింగ్ పవర్**

- – ఎవరైతే తమ సూక్ష్మ మరియు స్థూల కర్మేంద్రియాలపై రాజ్యం చేస్తారో వారే స్వరాజ్య అధికారులు. మన కర్మేంద్రియాలపై ఇప్పుడు మనం ఎంతగా అధికారులుగా ఉంటామో, అంతగా భవిష్యత్తులో రాజ్య అధికారము లభిస్తుంది. ఒకవేళ ఇప్పుడు ఒక్క జన్మ సదా అధికారిగా అవ్వలేకపోతే భవిష్య 21 జన్మలు ఎలా రాజ్యాధికారులుగా అవ్వగలరు? కావున, నేను సదాకాలపు స్వరాజ్యాధికారిగా ఉన్నానా లేక అప్పుడప్పుడూ ఉన్నానా అని పరిశీలించుకోండి. మనసు నన్ను నడిపిస్తుందా లేక నేను మనసును నడిపిస్తున్నానా?

**4. స్వచింతన -**

- – ఏ ఏ కర్మేంద్రియాలు నా ఆజ్ఞలను ఉల్లంఘిస్తున్నాయి అనగా శ్రీమతానుసారంగా నడుచుకోవడం లేదు?
- – నా మనసు వ్యర్థ సంకల్పాల నుండి పూర్తిగా ముక్తయిందా? ఒకవేళ కాకపోతే ఎక్కడెక్కడకు నా మనసు తిరుగుతుంది?
- – సంపూర్ణ స్వరాజ్యాన్ని ఎలా పొందవచ్చు?

**5. తపస్వీకుల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! కర్మేంద్రియాల రసాన్ని జన్మ జన్మలు తీసుకుంటూ జీవితం నీరసంగా అయ్యింది. కర్మేంద్రియాలు ఎంతగా రసాలను అనుభవిస్తాయో అంతగా వాటి తృష్ణ పెరుగుతూ ఉంటుంది. కావున ఇప్పుడిక నేను కర్మేంద్రియాల రసాల వెనుకపడను, ఈశ్వరునితో కలిసి స్వయాన్ని ఈశ్వరీయ రసంతో నింపుకుంటాను అని సంకల్పం చెయ్యండి. ఇప్పుడు ఈశ్వరీయ రసంతో స్వయాన్ని నింపుకుంటేనే జన్మజన్మలూ జీవన రసాలతో నిండుగా ఉండగలము. **గుర్తుంచుకోండి, కర్మేంద్రియాల రసాలు త్యాగం చెయ్యనిదే ఎవ్వరూ యోగయుక్తంగా అవ్వలేరు.**